సూర్య చిత్ర
నేటి దినపత్రిక
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
ENTERTAINMENT UNLIMITED
శుక్రవారం 18 ఏప్రిల్ 2025


suryachitramagazine@gmail.com



# 20 నిమిషాల ఆయువుపట్టు వీరమల్లు విన్యాసాలు

నేటి దినపత్రిక
సూర్య చిత్ర
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
ENTERTAINMENT UNLIMITED
శుక్రవారం 18 ఏప్రిల్ 2025




**పవన్ కళ్యాణ్‌కు పాన్ ఇండియా సినిమా చేయాలనే ఆసక్తి లేకున్నా పట్టుబట్టి నిర్మాత ఎ.ఎమ్. రత్నం 'హరిహర వీరమల్లు' ప్రాజెక్టును లైన్‌లో పెట్టాడు. ఇక తీరా ఆ సినిమా పవన్ పాలిటిక్స్ కారణంగా వాయిదాలతో ఇబ్బంది పడింది. చివరకు దర్శకుడు క్రిష్ మరో ప్రాజెక్టుకు షిఫ్ట్ కావడంతో జ్యోతికృష్ణ ఫినిషింగ్ టచ్ ఇస్తున్నారు. ఇక ఈ సినిమా కంటెంట్ పై ఆడియెన్స్‌లో ఇప్పటికి ఒక క్లారిటీ అయితే లేదు.**

మూడు సంవత్సరాల విరామం తర్వాత, పవన్‌కల్యాణ్ ఈ వేసవిలో ప్రేక్షకులను అలరించడానికి మళ్లీ వెండితెరపైకి రానున్నారు. భీమ్లానాయక్ చిత్రం అనంతరం 'హరిహరవీరమల్లు'తో బాక్సాఫీస్ బద్దలకొట్టడానికి రెఢీ అవుతున్నారు. ఈసారి, కేవలం నటన మాత్రమే కాదు. ఆయుధధారణతో, యుద్ధానికి సిద్ధంగా ఉన్న పవన్ కల్యాణ్, పీరియాడిక్ డ్రామా 'హరి హర వీర మల్లు'లో 20 నిమిషాల యాక్షన్ సన్నివేశాన్ని డిజైన్ చేసే బాధ్యతను కూడా తీసుకున్నారు. కేవలం హీరోగా మాత్రమే కాకుండా ఓ స్టంట్ మాస్టర్‌గా కూడా తన ప్రతిభను ఈ చిత్రం ద్వారా ఓ 20 నిమిషాల భారీ సన్నివేశం ద్వారా అందరికీ గూస్ బంప్స్ వచ్చే రేంజ్‌లో చిత్రీకరించారట.

# 20 నిమిషాల ఆయువుపట్టు వీరమల్లు విన్యాసాలు

"ఈ సినిమాలో మొత్తం ఆరు యాక్షన్ సీన్స్ ఉన్నాయి. కానీ ఈ సన్నివేశమే అత్యంత భారీగా ఉంటుంది. పవన్ దాన్ని విజువలైజ్‌గా చాలా అద్భుతంగా చూపించాలని నిర్ణయించుకున్నారు. ఇది దాదాపు 20 నిమిషాల పాటు నడుస్తుంది. హైదరాబాదులోని ప్రైవేట్ స్టూడియోలో 61 రోజులపాటు, 1100 మందికి పైగా కళాకారులతో చిత్రీకరించారు" అని దర్శకుడు జ్యోతికృష్ణా చెప్పారు. అంతర్జాతీయ స్టంట్ కొరియోగ్రాఫర్లు నిక్ పౌటల్, టాడోర్ లాజారోవ్ (అకా జోజీ), సౌత్ ఆఫ్రికా ఫైట్ మాస్టర్‌లు కలసి ఈ సన్నివేశాన్ని రూపొందించడానికి పవన్‌తో కలిసి వీరందరూ కూడా పనిచేశారు.

పవన్ పాన్ ఇండియా, హిస్టారికల్ నేపథ్యం అనే అంశాలు మాత్రమే కాస్త ఆసక్తిని కలిగిస్తున్నాయి. "ముగల్ సామ్రాజ్యం నాటి 17వ శతాబ్దం నేపథ్యంలో ఈ చిత్రం తెరకెక్కుతోంది. వీరమల్లు అనే వీరుడి సాహసాల చరిత్ర ఆధారంగా ఈ కథ






సాగుతుంది. ఈ పాత్ర కోసం పవన్ ప్రత్యేక శిక్షణ తీసుకున్నారు. ఆయుధాలను నిర్వహించడం, గుర్రపు స్వారీ, కత్తియుద్ధాలు, ఈటెతో రకరకాల పోరాటాలతో అందరూ ఆశ్చర్యపోయే విధంగా ఈ పోరాట సన్నివేశాలను పవన్ చిత్రీకరించారట.

"అలాగే, షోలిన్ కుంగ్ ఫూ ఆయుధాలపై కూడా ప్రత్యేక శిక్షణ పొందారు. గతంలో ఆయన నేర్చుకున్న మార్షల్ ఆర్ట్స్ అనుభవంతో పవన్ త్వరగా శిక్షణను అర్థం చేసుకుని స్ర్కీన్‌పై ప్రదర్శించగలిగారు" అని దర్శకుడు జ్యోతికృష్ణా చెప్పారు. పవన్ కత్తి సాము పోరాటాలు, యుద్ధ వాతావరణం బిగ్ స్ర్కీన్‌కు కనుల విందుగా ఉంటుందట. ఈ యుద్ధ సన్నివేశానికి తగినట్టుగా టెక్నికల్ ఎలిమెంట్స్ ద్వారా హాలీవుడ్ స్థాయి విజువల్స్, సంగీతం ఏర్పాటు చేస్తామని చిత్ర బృందం తెలిపింది. సినిమాలో మొగల్ చక్రవర్తుల కాలం నాటి నేపథ్యం మరో ప్రధాన ఆకర్షణగా నిలవనుందట. ఇక నిధి అగర్వాల్, జాక్వెలిన్ ఫెర్నాండేజ్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. అలాగే, బాబీ డియోల్, అర్జున్ రాంపాల్ వంటి ప్రముఖ నటులు ఇందులో భాగమవుతున్నారు.

నేటి దినపత్రిక
సూర్య చిత్ర
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
ENTERTAINMENT UNLIMITED





మోహన్ బాబు కూతురిగా ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చినా... ఫస్ట్ సినిమా అనగనగా ఓ ధీరుడులో ప్రతినాయకురాలిగా టెర్రిఫిక్ పర్ఫార్మెన్స్‌ని కుమ్మేసింది. టీవీ షోలతో పాటు సినిమాల్లో కూడా తనదైన నటనతో మెప్పించారు. మరోవైపు సోషల్ మీడియాలో కూడా యాక్టివ్‌గా ఉండే మంచు లక్ష్మీ.. తనకు సంబంధించి అప్‌డేట్స్‌ను షేర్ చేస్తుంటారు. అంతేకాకుండా ఫొటోలు, వీడియోలను కూడా అభిమానులతో పంచుకుంటుంటారు. తాజాగా మంచు లక్ష్మీ షేర్ చేసిన ఓ వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. దేవర సినిమాలోని చుట్టమల్లే సాంగ్‌కు స్టెప్పులేసింది. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతుంది. సూపర్ డ్యాన్స్ అంటూ కొందరు కామెంట్స్ చేస్తున్నారు.

నేటి దినపత్రిక
సూర్య చిత్ర
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
ENTERTAINMENT UNLIMITED
శుక్రవారం 18 ఏప్రిల్ 2025


# ఓటీటీ.. ఈ వారం ఫుల్? ఎంటర్?టైన్?మెంట్?




ప్రతి వారం ఓటీటీలో, థియేటర్‌లో పలు సినిమాలు ప్రేక్షకులని పలకరిస్తూ ఉంటాయి. థియేటర్‌లో హిట్టైన సినిమాలు కూడా కొద్ది రోజులకి ఓటీటీలో వస్తుండడంతో ప్రేక్షకులు వాటిని ఆసక్తికరంగా వీక్షిస్తూ ఉంటారు. ఈ వారం యాక్షన్ ఎంటర్‌టైనర్స్‌తో పాటు హారర్ థ్రిల్లర్ మూవీస్ ఓటీటీ రిలీజ్ కాబోతున్నాయి. ముందుగా థియేటర్‌లో విషయం చూస్తే.. తమన్నా డిఫరెంట్ రోల్‌లో మెయిన్ లీడ్‌లో నటించిన 'ఓదెల 2' మూవీ ఈ నెల 17న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఓటీటీలో రిలీజ్ అయిన 'ఓదెల రైల్వే స్టేషన్'కు సీక్వెల్‌గా ఈ సినిమా రాబోతుంది. ఇందులో భైరవిగా శివశక్తి పాత్రలో తమన్నా కనిపిస్తోంది. ఇక, ఐ హెూస్టేజి (మూవీ)– ఏప్రిల్ 18 వ తేదీ నుంచి స్ట్రీమింగ్ కానుంది. అమెజాన్ ప్రైమ్ లో గాడ్‌ఫాదర్ ఆఫ్ హాలెం (వెబ్‌సిరీస్)– ఏప్రిల్ 13 వ తేదీ నుంచి స్ట్రీమింగ్ కానుంది..ఖౌఫ్ (హిందీ సిరీస్) ఏప్రిల్ 18 వ తేదీ నుంచి స్ట్రీమింగ్ కానుంది. జియో హాట్‌స్టార్ లో ది లాస్ట్ ఆఫ్ అజ్2 (వెబ్‌సిరీస్) ఏప్రిల్ 14 వ తేదీ నుంచి స్ట్రీమింగ్ కానుంది. ది స్టోలెన్ గర్ల్ (వెబ్‌సిరీస్) ఏప్రిల్ 16 వ తేదీ నుంచి స్ట్రీమింగ్ కానుంది. సోనీలివ్ లో చమక్: ది కన్‌క్లూజన్ (హిందీ సిరీస్)– ఏప్రిల్ 14వ తేదీ నుంచి స్ట్రీమింగ్ కానుంది.

ఈ వారం అటు థియేటర్లలో, ఇటు ఓటీటీల్లో.. ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్ అందించేందుకు కొత్త సినిమాలు రాబోతున్నాయి. హారర్ థ్రిల్లర్ మూవీస్‌తో పాటు యాక్షన్ ఎంటర్‌టైనర్స్ సందడి చేయనున్నాయి. వేసవి కానుకగా ఈ వారం వస్తోన్న మూవీస్ లిస్ట్ ఓసారి చూస్తే..

### హారర్ థ్రిల్లర్ 'ఓదెల 2'

మిల్కీ బ్యూటీ తమన్నా శివశక్తిగా డిఫరెంట్ రోల్‌లో శివశక్తిగా నటించిన లేటెస్ట్ మూవీ 'ఓదెల 2'. అశోక్ తేజ తెరకెక్కించిన ఈ మూవీ ఈ నెల 17న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఓటీటీలో రిలీజై మంచి విజయం సాధించిన 'ఓదెల రైల్వే స్టేషన్'కు సీక్వెల్‌గా రూపొందిన మూవీలో తమన్నాతో పాటు హెబ్బా పటేల్, వశిష్ట ఎన్ సింహా కీలక పాత్రలు పోషించారు. భైరవిగా శివశక్తి పాత్రలో తమన్నా లుక్స్, ట్రైలర్ ఇప్పటికే సినిమాపై భారీగా హైప్ పెంచేశాయి. దుష్టశక్తుల నుంచి ఓదెల గ్రామాన్ని మల్లన్న ఎలా రక్షించాడనేది 'ఓదెల 2' కథాంశం.

### తల్లీకొడుకుల స్టోరీ 'అర్జున్ సన్నాఫ్ వైజయంతి'

టాలీవుడ్ యంగ్ హీరో కల్యాణ్ రామ్, లేడీ సూపర్ స్టార్ విజయశాంతి ప్రధాన పాత్రల్లో నటించిన లేటెస్ట్ మూవీ 'అర్జున్ సన్నాఫ్ వైజయంతి'. ఈ సినిమాలో విజయశాంతి పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా కనిపించనున్నారు. ఈ నెల 18న సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. కల్యాణ్ రామ్ సరసన సయీ మంజ్రేకర్ హీరోయిన్‌గా నటించగా.. సోహైల్ ఖాన్, శ్రీకాంత్, పృథ్వీరాజ్ కీలక పాత్రలు పోషించారు. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వం వహించగా.. అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు సినిమాను నిర్మించారు. మదర్ సెంటిమెంట్ ప్రధానాంశంగా మూవీ రూపొందినట్లు ట్రైలర్‌ను బట్టి తెలుస్తోంది.

### జలియన్ వాలాబాగ్ మారణకాండపై

బాలీవుడ్ స్టార్ హీరో అక్షయ్ కుమార్ ప్రధాన పాత్రలో నటించిన లేటెస్ట్ మూవీ 'కేసరి 2'. 1919లో అమృత్‌సర్‌లో జరిగిన జలియన్ వాలాబాగ్ ఊచకోత ఆధారంగా ఈ మూవీని తెరకెక్కించారు. ఈ నెల 18న సినిమా రిలీజ్ కానుంది. ఈ మూవీలో శంకర్ నాయర్ అనే లాయర్ పాత్రలో అక్షయ్ నటించారు. కరణ్ సింగ్ త్యాగి దర్శకత్వం వహించిన ఈ సినిమాలో.. మాధవన్, అనన్య పాండే కీలక పాత్రలు పోషించారు.

### రవితేజ 'నా ఆటోగ్రాఫ్' రీ రిలీజ్

మాస్ మహారాజ రవితేజ న్యూ లుక్‌లో తెరకెక్కిన రొమాంటిక్ డ్రామా మూవీ 'నా ఆటోగ్రాఫ్ స్వీట్ మెమొరీస్'. 2004లో విడుదలైన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని అందుకుంది. ఈ మూవీ మరోసారి ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. ఈ నెల 18న థియేటర్లలో రీ రిలీజ్ కానుంది. ఎస్.గోపాల్ రెడ్డి దర్శకత్వం వహించిన సినిమాలో.. గోపిక, భూమిక, మల్లికా, సునీల్, కృష్ణ భగవాన్ కీలక పాత్రలు పోషించారు.

ఓటీటీల్లోకి వచ్చే సినిమాలివే..

నెట్ ఫ్లిక్స్ – ది గ్లాస్ డోమ్ (వెబ్ సిరీస్ – ఏప్రిల్ 15), ఐ హెూస్టేజీ (మూవీ – ఏప్రిల్ 18)

అమెజాన్ ప్రైమ్ – గాడ్ ఫాదర్ ఆఫ్ హాలెం (వెబ్ సిరీస్ – ఏప్రిల్ 13), ఖౌఫ్ (హిందీ సిరీస్ – ఏప్రిల్ 18)

జియో హాట్ స్టార్ – ది లాస్ట్ ఆఫ్ ఆజ్ 2 (వెబ్ సిరీస్ – ఏప్రిల్ 14), ది స్టోలెన్ గర్ల్ (వెబ్ సిరీస్ – ఏప్రిల్ 16)

సోనీ లివ్ – చమక్: ది కన్‌క్లూజన్ (హిందీ సిరీస్ – ఏప్రిల్ 14)

### సూపర్? 5

గత వారం ఓటీటీల్లో కోర్ట్, ఛావా, ప్రావింకూడు షప్పు, ఛోరీ 2 సహా మరిన్ని పాపులర్ చిత్రాలు అడుగుపెట్టాయి. ఈ ఏప్రిల్ మూడో వారంలోనూ (ఏప్రిల్ 14 – 19) కొన్ని సినిమాలు, సిరీస్?లు స్ట్రీమింగ్?కు రెడీ అయ్యాయి. కానీ గతవారంతో పోలిస్తే తక్కువ రిలీజ్?లే ఉన్నాయి. కానీ ఈ వారం ఓటీటీల్లోకి వచ్చే వాటిలో ఐదు ఇంట్రెస్టింగ్?గా కనిపిస్తున్నాయి. వివిధ జానర్లలో చిత్రాలు స్ట్రీమింగ్?కు అడుగుపెట్టనున్నాయి. ఈ వారం ఓటీటీల్లో టాప్–5 రిలీజ్?లు ఇవే..

### ఖౌఫ్

హారర్ థ్రిల్లర్ వెబ్ సిరీస్ 'ఖౌఫ్' ఈ శుక్రవారం ఏప్రిల్ 18వ తేదీన అమెజాన్ ప్రైమ్ వీడియో ఓటీటీ ప్లాట్?ఫామ్?లో స్ట్రీమింగ్?కు రానుంది. ఈ సిరీస్?లో మోనికా పవర్, చమ్ దరంగ్, అభిషేక్ కపూర్, రతజ్ చౌహాన్ ప్రధాన పాత్రలు పోషించారు. ఇటీవలే వచ్చిన కౌఫ్ ట్రైలర్ భయపెట్టేలా ఇంటెన్స్ హారర్ ఎలిమెంట్లతో ఉంది. దీంతో ఈ సిరీస్?పై ఆసక్తి పెరిగింది. ఈ హారర్ సిరీస్?కు స్మితా సింగ్ షోరన్నర్‌గా ఉన్న ఈ సిరీస్?కు పంకజ్ కుమార్, సూర్య బాలకృష్ణన్ దర్శకత్వం వహించారు. ఏప్రిల్ 18 నుంచి ప్రైమ్ వీడియో ఖౌఫ్ సిరీస్?ను చూడొచ్చు.

### లాస్ట్ ఆఫ్ అజ్ సీజన్ 2

పాపులర్ వెబ్ సిరీస్ లాస్ట్ ఆఫ్ అజ్?కు రెండో సీజన్ వచ్చేసింది. ఈ సిరీస్ రెండో సీజన్ ఫస్ట్ ఎపిసోడ్ ఈ సోమవారం (ఏప్రిల్ 14) జియోహాట్?స్టార్ ఓటీటీలో అడుగుపెట్టింది. మే 26వ తేదీ వరకు ప్రతీ సోమవారం ఓ ఎపిసోడ్ హాట్?స్టార్ ఓటీటీలోకి ఎంట్రీ ఇస్తుంది. ఈ సర్వైవల్ థ్రిల్లర్ సిరీస్?లో పెడ్రో కాస్టెల్, బెల్లా రామ్సే లీడ్ రోల్స్ చేశారు. లాస్ట్ ఆఫ్ అజ్ సిరీస్?కు క్రెగ్ మాజిన్, నీల్ డ్రక్?మ్యాన్ క్రియేటర్లుగా ఉన్నారు.



### లాగ్‌ఔట్

సైబర్ థ్రిల్లర్ సినిమా 'లాగ్‌ఔట్' జీ5 ఓటీటీలో ఈ శుక్రవారం ఏప్రిల్ 18వ తేదీన స్ట్రీమింగ్‌కు రానుంది. థియేటర్లలో కాకుండా ఓటీటీలోకి డైరెక్ట్ స్ట్రీమింగ్‌కు అడుగుపెడుతోంది. దివంగత నటుడు ఇర్ఫాన్ ఖాన్ కుమారుడు బాబిల్ ఖాన్ ఈ మూవీలో ప్రధాన పాత్ర పోషించారు. 'లాగ్‌ఔట్' సినిమాకు అమిత్ గోలానీ దర్శకత్వం వహించారు. ఏప్రిల్ 18 నుంచి జీ5లో ఈ హిందీ చిత్రాన్ని చూడొచ్చు.

### మేరే హస్బెండ్ కీ బీవీ

బాలీవుడ్ రొమాంటిక్ కామెడీ సినిమా మేరే హస్బెండ్ కీ బీవీ.. ఏప్రిల్ 18వ తేదీన జియోహాట్ స్టార్ ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లో స్ట్రీమింగ్‌కు రానుంది. ఈ చిత్రంలో అర్జున్ కపూర్, భూమి పడ్నేకర్, రకుల్ ప్రీత్ సింగ్ లీడ్ రోల్స్ చేశారు. ఫిబ్రవరి 21న థియేట ర్లలో విడుదలైన ఈ మూవీ డిజాస్టర్ అయింది. మేరే హస్బెండ్‌కీ బీవీ సినిమాకు ముదాసర్ అజీజ్ దర్శకత్వం వహించారు. రూ.60కోట్ల బడ్జెట్ ఖర్చైన ఈ చిత్రం రూ.15కోట్ల కలెక్షన్లు కూడా దక్కించుకోలేకపోయింది.

### దావీద్

మలయాళ యాక్షన్ సినిమా దావీద్.. ఏప్రిల్ 18వ తేదీన జీ5 ఓటీటీలో స్ట్రీమింగ్‌కు రానుంది. ఆంటోనీ వర్గీస్, లిజోమోల్ జోస్, మో ఇస్మాయిల్ ప్రధాన పాత్రలు పోషించిన ఈ చిత్రానికి గోవింద్ విష్ణు దర్శకత్వం వహించారు. ఫిబ్రవరి 14న ఈ చిత్రం థియేటర్లలో విడుదలైంది. రెండు నెలల తర్వాత ఇప్పుడు ఏప్రిల్ 18న జీ5 ఓటీటీలోకి దావీద్ చిత్రం అడుగుపెట్టనుంది.

సూర్య చిత్ర
నేటి దినపత్రిక
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
ENTERTAINMENT UNLIMITED
శుక్రవారం 18 ఏప్రిల్ 2025





తెలుగమ్మాయి అయిన సుమయ రెడ్డి హీరోయిన్‌గా, నిర్మాతగా, రచయితగా వ్యవహరించిన 'డియర్ ఉమ' అనే చిత్రం ఏప్రిల్ 18న రాబోతోంది. ఈ చిత్రంలో పృథ్వీ అంబర్ హీరోగా నటించారు. ఈ మూవీకి లైన్ ప్రొడ్యూసర్‌గా నగేష్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా నితిన్ రెడ్డి వ్యవహరించారు. ఇక ఈ సినిమాకు సాయి రాజేష్ మహాదేవ్ స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శకత్వ బాధ్యతలు నిర్వర్తించారు. ఇక ఎన్నో చిత్రాలకు అద్భుతమైన విజువల్స్ అందించిన రాజ్ తోట కెమెరామెన్‌గా, బ్లాక్ బస్టర్ చిత్రాలకు మ్యూజిక్ అందించిన రదన్ సంగీత దర్శకుడిగా పని చేశారు. ఇక ప్రమోషన్స్‌లో భాగంగా సుమయ రెడ్డి మీడియాతో ఆసక్తికరమైన విషయాలను పంచుకున్నారు.

సుమయ రెడ్డి  మీ నేపథ్యం ఏంటి?
మాది అనంతపూర్. మోడలింగ్ రంగం నుంచి ఇటు వైపు వచ్చాను. నాకు చిన్నప్పటి నుంచీ సినిమాలంటే ఇష్టం. మొదట్లో సినిమాలు చేయడం అంటే చాలా ఈజీ అనుకున్నాను. కానీ అది అంత సులభం కాదు అని అర్థమైంది.

డియర్ ఉమ కథను రాయడానికి, సినిమా చేయడానికి స్ఫూర్తి ఏంటి?
కరోనా టైంలో నాకు ప్రతీ రోజూ ఓ కల వస్తూనే ఉండేది. అది నన్ను వెంటాడుతూ ఉన్నట్టుగా అనిపించింది. అలా ఆ కలలో వచ్చిన పాయింట్ మీదే కథను రాసుకున్నాను. అందరికీ కనెక్ట్ అయ్యేలా మా చిత్రం ఉంటుంది.

డియర్ ఉమ చిత్రంలోకి పృథ్వీ అంబర్ ఎలా వచ్చారు?
తెలుగు హీరోని ట్రై చేశాం. కానీ చాలా కారణాల వల్ల మిస్ అవుతూ వచ్చాం. కానీ పృథ్వీ అంబర్‌కి కథ చెప్పిన వెంటనే ఓకే చేశారు. కొత్త ప్రొడక్షన్ అని కూడా చూడకుండా కథ నచ్చిన వెంటనే ఓకే చెప్పారు.

డియర్ ఉమ చిత్రంలో వైద్య రంగం మీద విమర్శలు గుప్పిస్తున్నారా?
కార్పొరేట్ హాస్పిటల్స్‌లో జరిగే వాటిని చూపించబోతున్నాం. డాక్టర్లు, పేషెంట్స్‌కి మధ్యలో ఉండే పర్సన్స్ సరిగ్గా లేకపోతే ఏం జరుగుతుందో చూపిస్తాం.

సూర్య చిత్ర
నేటి దినపత్రిక
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
ENTERTAINMENT UNLIMITED
శుక్రవారం 18 ఏప్రిల్ 2025





# బర్త్‌డే స్పెషల్



విక్రమ్ భారతీయ సినీ నటుడు 1966 ఏప్రిల్ 17న రామనాథపురం జిల్లా పరమకుడిలో జన్మించారు. ఇప్పుడు నివాసం వుండేది మహాలింగపురం, కోడం బాక్కం, చెన్నై. చెన్నై లోని లయోలా డిగ్రీ కళాశాల నుంచి బీఏ ఆంగ్ల సాహిత్యంలో పట్టా పుచ్చుకున్నారు. ఎంబీఏ కూడా అక్కడే చదివారు.

విక్రమ్ తెలుగు, తమిళ సినిమాల్లో నటించాడు. తెలుగు సినిమా శివపుత్రుడు తమిళ మూలమైన పితామగన్ చిత్రానికి గాను జాతీయ ఉత్తమ నటుడిగా అవార్డు అందుకున్నారు.

తెలుగు ప్రేక్షకులను అలరించిన విక్రం సినిమాలు అక్క పెత్తనం చెల్లెలి కాపురం, చిరునవ్వుల వరమిస్తావా, బంగారు కుటుంబం , ఆడాళ్ళా మజాకా, అక్కా బాగున్నావా, కుర్రాళ్ళ రాజ్యం, 9 నెలలు, శివపుత్రుడు, అపరిచితుడు, మజా, మల్లన్న, రావణ్, నాన్న, ఐ.

నేటి దినపత్రిక
సూర్య చిత్ర
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
ENTERTAINMENT UNLIMITED



తమన్నా భాటియా హైలీ యాంటిసిపేటెడ్ మూవీ 'ఓదెల 2'లో నెవర్ బిఫోర్ క్యారెక్టర్ లో అలరించడానికి సిద్ధంగా వున్నారు. సూపర్ నాచురల్ థ్రిల్లర్ 'ఓదెల రైల్వే స్టేషన్'కి సీక్వెల్ ఇది. సంపత్ నంది సూపర్ విజన్ లో అశోక్ తేజ దర్శకత్వంలో, మధు క్రియేషన్స్, సంపత్ నంది టీమ్‌వర్క్స్‌పై డి. మధు నిర్మించిన ఈ చిత్రం ప్రమోషనల్ కంటెంట్ తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తోంది. తమన్నా నాగ సాధువుగా, మిస్టరీ ఎనర్జీతో కూడిన పాత్రలో కనిపించనున్నారు. హెబ్బా పటేల్, వశిష్ట ఎన్. సింహ ముఖ్యమైన పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమా టీజర్ ట్రైలర్ అంచనాలని నెక్స్‌ట్ లెవెల్ కి తీసుకెళ్ళింది. ఈ వేసవిలో బిగ్గెస్ట్ ఎట్రాక్షన్ లలో ఒకటిగా ఏప్రిల్ 17న ఓదెల2 థియేటర్స్ లో విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. తమన్నా భాటియా మాట్లాడుతూ.. ఈ సినిమా ఏప్రిల్ 17న పాన్ ఇండియా థియేటర్స్ లో వస్తుంది. తప్పకుండా వెళ్లి చూడండి. ఈ సినిమా సంపత్, మధు కోసం గొప్పగా ఆడాలని కోరుకుంటున్నాను. 20 ఏళ్లుగా ఎన్నో ప్రొడక్షన్స్ లో పనిచేశాను. కానీ ఇంత పాషన్ వున్న ప్రొడ్యూసర్, క్రియేటర్స్ చాలా అరుదుగా ఉంటారు. ఈ సినిమాలో భాగం కావడం అదృష్టంగా భావిస్తున్నాను. శివశక్తి పాత్ర, ఈ సినిమా నా కెరీర్లో చాలా స్పెషల్ గా ఉండబోతుంది.17 ఏప్రిల్ కోసం చాలా ఈగర్ గా వెయిట్ చేస్తున్నాను. మధు ఈ సినిమాని చాలా అద్భుతంగా అన్ని జాగ్రత్తలు తీసుకుని నిర్మించారు. ప్రతి ప్రమోషన్ మెమోరబుల్ గా చేశారు. ఈ ఈవెంట్ కొచ్చి మమ్మల్ని విష్ చేసిన శర్వానంద్‌కి థాంక్యూ. శర్వానంద్, నేను ఎప్పుడూ మీట్ కాలేదు. ఆయనతో కలిసి నటించాలనుంది. శివశక్తి పాత్రను నాకు ఇచ్చినందుకు సంపత్, అశోక్ తేజకు కృతజ్ఞతలు. వశిష్ఠ అద్భుతంగా నటించారు. అజినిస్ ఈ సినిమాకి సోల్ ఫుల్ మ్యూజిక్ ఇచ్చారు. తప్పకుండా ఈ సినిమా మీ అందరికీ నచ్చుతుంది. మీ అందరి రెస్పాన్స్ కోసం ఎదురు చూస్తున్నాను' అన్నారు.



నేటి దినపత్రిక
సూర్య చిత్ర
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
ENTERTAINMENT UNLIMITED





అతుల్య రవి కోయంబత్తూరుకి చెందిన నటి. ఆమె ప్రధానంగా తమిళ చిత్రాలలో నటిస్తుంది. ఆమె 2017లో చలనచిత్ర అరంగేట్రం చేసింది. తర్వాత కొన్ని తమిళ సినిమాల్లో కథానాయకిగా ఆకట్టుకుంది. తెలుగులో కూడా సుపరిచితురాలు. 21 డిసెంబర్ 1994లో తమిళనాడు రాష్ట్రంలోని కోయంబత్తూరులో జన్మించింది అతుల్య రవి. ఈమె అసలు పేరు దివ్య. తమిళనాడులోని కోయంబత్తూరులోని వివేకం మెట్రిక్యులేషన్ హయ్యర్ సెకండరీ పాఠశాలలో పాఠశాల విద్యను అభ్యసించింది. తమిళనాడు రాష్ట్రంలోని కోయంబత్తూరులోని కర్పగం కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చదివింది. 'పల్వాది కాదల్' అనే ఓ తమిళ యూట్యూబ్ షార్ట్ ఫిల్మ్ ద్వారా నటనలో కెరీర్ ప్రారంభించింది ఈ వయ్యారి భామ. 2017లో కాదల్ కన్ కట్టుదే అనే ఓ తమిళ చిత్రంలో కథానాయకిగా సినీ అరంగేట్రం చేసింది ముద్దుగుమ్మ అతుల్య రవి.



ఐశ్వర్యా మీనన్ ప్రధానంగా తమిళం, తెలుగు, మలయాళం, కన్నడ చిత్రాల్లో నటిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. ఆమె 1995 మే 8న తమిళనాడులోని ఈరోడ్‌లో జన్మించింది, ఈ అమ్మడు పెరిగిందంతా చెన్నైలో.. ఆమె చెన్నైలోని ఎస్ఆర్ఎమ్ యూనివర్సిటీ నుంచి జర్నలిజంలో డిగ్రీ పూర్తిచేసింది. ఐశ్వర్యా తన నటనా జీవితాన్ని 2012లో కన్నడ చిత్రం దాసవాళాతో మొదలుపెట్టింది. అయితే, ఆమెకు గుర్తింపు తెచ్చిన చిత్రం 2013లో విడుదలైన తమిళ చిత్రం తమిళ్‌పడం 2.0. తెలుగులో ఈ ముద్దుగుమ్మ నా రాఖీ కథ అనే సినిమాతో కెరీర్ మొదలుపెట్టింది. నటనతో విభిన్న పాత్రల్లో నటించి, విమర్శకుల ప్రశంసలు అందుకుంది.

నేటి దినపత్రిక
సూర్య చిత్ర
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
ENTERTAINMENT UNLIMITED





తేజస్వి మదివాడ 1991, జూలై3న హైదరాబాద్ లో జన్మించింది. నాన్న ప్రభుత్వ ఉద్యోగి. మాస్ కమ్యూనికేషన్‌లో డిగ్రీ చేసింది. సినిమాల్లోకి రాకముందు ఓ డ్యాన్స్ ఇనిస్టిట్యూట్‌లో పార్ట్‌టైం డ్యాన్స్ ఇన్‌స్ట్రక్టర్‌గా చేసింది. మొదటగా అల్లు అర్జున్ తో కలిసి 7అప్ ప్రకటనకు పనిచేసింది. తరవాత డాబర్ గులాబరీ నిర్వహించిన పోటీలో ద్వితీయ స్థానంలో నిలిచింది. మిస్ హైదరాబాద్ గా ఎంపికయింది.

తేజస్వి మదివాడ 2013లో వచ్చిన సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు చిత్రంద్వారా తెలుగు తెరకు పరిచయమైన తేజస్వికి రాంగోపాల్ వర్మ దర్శకత్వంలో వచ్చిన ఐస్‌క్రీం చిత్రంతో హీరోయిన్‌గా గుర్తింపు వచ్చింది.

నేటి దినపత్రిక
సూర్య చిత్ర
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
ENTERTAINMENT UNLIMITED
శుక్రవారం 18 ఏప్రిల్ 2025




ఇప్పటికే ఇలాంటి హాట్ ఫొటోషూట్లతో ఊర్వశీ రౌతేలా ఇంటర్నెట్‌ను షేక్ చేస్తోంది. ఇప్పుడు ఆమెకు పోటీగా రుమా శర్మ ఆకట్టుకుంటోంది. ఫేమస్ టీవీ నటి రుమా శర్మ... బోల్డ్ ఫొటోలతో... అందాల విందు చేస్తూ... ఇంటర్నెట్ సెన్సేషన్ అవుతోంది. ఆమె ఏ పిక్స్ పెట్టినా... అవి సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అరవిరిసిన అందాలపై పెద్ద చర్చే జరుగుతోంది. బోల్డ్‌నెస్ విషయంలో ఆమె ఊర్వశీ రౌతేలాను మించిపోయిందని కొందరు నెటిజన్లు కామెంట్ చేస్తున్నారు. స్కిన్ షోలో ఎక్కడా వెనక్కి తగ్గట్లేదు. రుమా బోల్డ్ ఫొటోలు చూసి... ఆమెకు ఫ్యాన్ ఫాలోయింగ్ పెరుగుతోంది. అందుకే ఇండియాలోని ఫేమస్ టీవీ నటుల్లో ఆమె పేరు కూడా వినిపిస్తోంది. రుమా శర్మకి పెద్దగా బ్యాక్‌గ్రౌండ్ అంటూ ఏదీ లేదు. తన తల్లి ద్వారా ఆమె టీవీ ప్రపంచంలోకి అడుగుపెట్టింది.

నేటి దినపత్రిక
సూర్య చిత్ర
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
ENTERTAINMENT UNLIMITED





అలా ఎలా చిత్రంతో తెలుగు తెరకు పరిచయమైన ముద్దుగుమ్మ హెబ్బా పటేల్. కుమారి 21ఎఫ్ చిత్రంతో తెలుగుప్రేక్షకుల మదిలోచెరగని ముద్ర వేసింది ఈ భామ. హెబ్బా పటేల్ ఇటీవల నటిస్తున్న తాజా చిత్రం “ఓదెల 2”. ఆమె ఈ సినిమా గురించి మాట్లాడుతూ, “ఇది ఊహించని అదృష్టం” అని పేర్కొంది, ఈ సినిమా సీక్వెల్ చాలా గ్రాండ్ స్కేల్‌లో ఉంటుందని, యూనివర్సల్ అప్పీల్ ఉంటుందని తెలిపింది. ‘ఓదెల రైల్వే స్టేషన్’ లాక్‌డౌన్ టైమ్‌లో ధైర్యం చేసి తీసిన ఓటీటీ సినిమా. అది ఊహించని విజయాన్ని సాధించింది. సినిమా చేసేటప్పుడుకానీ. స్ట్రీమింగ్ అయి ప్రేక్షకాదరణ పొందుతున్నప్పుడుకానీ.. భవిష్యత్తులో దీనికి ఇంత గ్రాండ్ స్కేల్‌లో సీక్వెల్ వస్తుందని మేం ఎవరూ ఊహించలేదు.

నేటి దినపత్రిక
సూర్య చిత్ర
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
ENTERTAINMENT UNLIMITED
శుక్రవారం 18 ఏప్రిల్ 2025





ఢిల్లీ బ్యూటీ దేవియాని శర్మ.. టాలీవుడ్ లో తనకంటూ స్పెషల్ ఇమేజ్ సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. రెండు వెబ్ సిరీసుల్లో నటించి ఓ రేంజ్ లో ఫ్యాన్ బేస్ సొంతం చేసుకుంది. సోషల్ మీడియాలో కూడా వేరే లెవెల్ లో ఫాలోవర్స్ ను పెంచుకుంటోంది. తన అందచందాలతో ఆకట్టుకుంటూ కుర్రాళ్ల దృష్టి తన వైపు తిప్పుకుంటోంది. నెట్టింట ఎప్పుడూ యాక్టివ్ గా ఉండే అమ్మడు.. తన ఫ్యాన్స్ కోసం కొత్త కొత్త పిక్స్ ను షేర్ చేస్తూ సందడి చేస్తుంటుంది.  అటు చీరల్లో.. ఇటు బికినీల్లో అందాలు ఆరబోస్తూ మైమరపిస్తుంటోంది. ఎక్కువగా పొట్టి బట్టల్లో గ్లామర్ షో చేస్తూ ఫిదా చేస్తుంటోంది. గ్లామర్ డోస్ విషయంలో తగ్గేదేలే అంటూ స్టిల్స్ ఇస్తుంటుంది. మత్తెక్కించే ఫోజులతో కిర్రెక్కిస్తుంటోంది. డైలీ తన సోషల్ మీడియా వాల్ చూడాలనిపించేలా ట్రీట్స్ ఇస్తుంటుంది. నెట్టింట సెగలు పుట్టిస్తూ మైండ్ బ్లాక్ చేస్తుంటుంది. ఎప్పటికప్పుడు తన పిక్స్ తోనే ఫుల్ ట్రెండింగ్ లో ఉంటోంది అమ్మడు. అయితే టాలీవుడ్ నటుడు నవీన్ చంద్ర భానుమతి రామకృష్ణ మూవీతో తెలుగు సినీ ఇండస్ట్రీకి పరిచయమైంది దేవియాని శర్మ. ఆ తర్వాత పలు చిత్రాల్లో కనిపించింది. ఆకాష్ పూరి రొమాంటిక్ సినిమాలో హీరో ఫ్రెండ్ గా నటించి మెప్పించింది. సేవ్ ది టైగర్స్, సైతాన్ వెబ్ సిరీసులతో తెలుగులో మంచి క్రేజ్ సంపాదించుకుంది. ఆ రెండు సిరీసుల్లో తన నటనతో ఆకట్టుకుంది అమ్మడు. ఆ సిరీసుల సీక్వెల్ సీజన్స్ లో కూడా నటిస్తోంది దేవియాని శర్మ. సేవ్ ద టైగర్స్ వెబ్ సిరీస్ లో హై ప్రొఫైల్ ఫెమినిస్ట్ లాయర్ గా నటించి మెప్పించింది. సైతాన్ వెబ్ సిరీస్ లో రఫ్ అండ్ బోల్డ్ క్యారెక్టర్ లో ఓ రేంజ్ లో యాక్ట్ చేసింది. ఇప్పుడు పెద్ద హీరోల చిత్రాల్లో అవకాశాలు దక్కించుకునేందుకు ప్రయత్నిస్తోంది.

నేటి దినపత్రిక
సూర్య చిత్ర
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
ENTERTAINMENT UNLIMITED





ప్రేమమ్ సహా పలు బ్లాక్ బస్టర్ చిత్రాల్లో నటించిన అనుపమ పరమేశ్వరన్ కి తెలుగు ప్రేక్షకులలో భారీ ఫాలోయింగ్ ఉన్న సంగతి తెలిసిందే. ఈ భామ ఇటీవల కోలీవుడ్ లోను వరుస చిత్రాలలో నటిస్తోంది. ఇలాంటి సమయంలో అనుపమ తన కోస్టార్ ధృవ్ విక్రమ్‌తో డేటింగ్ ప్రారంభించిందంటూ ప్రచారం ఊపందుకుంది. తాజాగా ఈ జంట కలిసి ఉన్న ఫొటో ఒకటి లీక్ అయింది. ఈ ఫోటో చూడగానే, నెటిజనులు షాక్ కి గురయ్యారు. ఇద్దరూ డేటింగ్ చేస్తున్నారా? అని ఆశ్చర్యపోయారు. మ్యూజిక్ స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్ స్పాటిఫైలో అనుపమ - ధ్రువ్ మధ్య షేర్డ్ ప్లే జాబితాను నెటిజనులు గుర్తించిన తర్వాత ఈ ఫోటో లీక్ అయింది. కానీ ప్లేజాబితాలోని పాటలు నెటిజన్లను ఆకర్షించలేదు. దానికి బదులుగా ప్లేజాబితా ఫోటో అభిమానులను రెప్ప వేయకుండా చూసేలా చేసింది. స్పోటిఫై ప్లేజాబితాలో ఎడ్ షీరన్, ర్యాన్ గోస్లింగ్, జస్టిన్ హర్విట్జ్ సహా పలు హిట్ పాటలు ఉన్నాయి. ఈ ఫోటో వైరల్ కావడంతో, నెటిజనులు రకరకాలుగా ఊహిస్తున్నారు. ఎందుకంటే.. నిజానికి ఈ జోడీ బైసన్ అనే తమిళ చిత్రంలో కలిసి నటిస్తున్నారు. ఈ సినిమాకి ఆశించిన బజ్ లేదు. దీంతో బజ్ తెచ్చేందుకు ఇలా పబ్లిసిటీకి దిగారని అనుమానిస్తున్నారు. అందుకే చాలా మంది ఇది పబ్లిసిటీ స్టంటా? అని ప్రశ్నించారు. ఇందులో అనుపమ - ధ్రువ్ స్క్రీన్ ని షేర్ చేసుకుంటున్నారు. లేదా ఇద్దరూ నిజంగా ఒకరిలో ఒకరు ప్రేమను కనుగొన్నారా? అని కొందరు నెటిజనులు ప్రశ్నిస్తున్నారు.

సూర్య చిత్ర
నేటి దినపత్రిక
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
ENTERTAINMENT UNLIMITED





తెలుగు సినిమా దగ్గర ఎన్నో దశాబ్దాల పాటుగా నెంబర్ 1 హీరోగా ఎవరైనా ఉన్నారు అంటే అది నిర్మొహమాటంగా మెగాస్టార్ చిరంజీవే అని చెప్పవచ్చు. కాగా మెగాస్టార్ చిరంజీవికి తెలుగు రాష్ట్రాల్లో ఉన్న మార్కెట్ అంతా ఇంతా కాదు. తనతో ఉన్న ఎంతోమంది స్టార్ హీరోస్ సైతం తన రేంజ్ లో మార్కెట్ ని కొనసాగించలేకపోయారు. అలా తెలుగు మార్కెట్ లో స్పెషల్ ప్లేస్ సొంతం చేసుకున్న మెగాస్టార్ చిరంజీవి ఇపుడు తన మార్కెట్ విషయంలో స్ట్రగుల్ అవుతున్నారు. కాగా మెగాస్టార్ నటించిన వాల్తేరు వీరయ్య తర్వాత మళ్ళీ ఆ రేంజ్ హిట్ లేదు. రీమేక్ చిత్రాలు గతంలోలా వర్కౌట్ కావడం లేదు. దీనితో ఫ్రెష్ కథల పైనే దృష్టి పెట్టి స్టార్ట్ చేసిన సినిమానే విశ్వంభర. తెలుగు సినిమా దగ్గర తక్కువగా టచ్ చేస్తున్న జానర్ ఫాంటసీ బ్యాక్ డ్రాప్ లో చిరంజీవి చేస్తున్న ఈ సినిమాని బింబిసార దర్శకుడు వశిష్ట మల్లిడి తెరకెక్కిస్తున్నాడు. కాగా ఈ సినిమా అనౌన్స్ చేసినపుడు ఉన్న హైప్ వేరు. "రాజమౌళితో మెగాస్టార్ మూవీ.. ఆ ఒక్క రీజన్ తో క్యాన్సిల్.. లేదంటేనా" ఎందుకంటే చిరంజీవికి ఫాంటసీ జానర్ చిత్రాలకి స్పెషల్ బాండ్ ఉంది. గతంలో వచ్చిన జగదేక వీరుడు అతిలోక సుందరి అలాగే అంజి లాంటి సినిమాలు తెలుగు ఆడియెన్స్ మర్చిపోలేరు. అందుకే ఇది అనౌన్స్ చేసినపుడు ఉన్న హైప్ వేరే లెవెల్. కానీ ఈ సినిమా నుంచి గత ఏడాది దసరా కానుకగా వచ్చిన టీజర్ గ్లింప్స్ మాత్రం సినిమాకి గట్టి దెబ్బ వేసింది. దీనితో మళ్ళీ చాలా పనులు మొదటి నుంచి చేయాల్సి వచ్చింది. కాగా దీని ప్రభావం సినిమాపై ఉన్న ఓటిటి డీలింగ్ సహా థియేట్రికల్ బిజినెస్ పై కూడా గట్టి ఎఫెక్ట్ చూపించాయి. షాకింగ్ గా ఏ ఓటిటి సంస్థ కూడా ఈ సినిమా కొనేందుకు ముందుకు రాలేదు. కానీ లేటెస్ట్ గా వచ్చిన ఫస్ట్ సింగిల్ దెబ్బకి అన్నీ లేచినట్టు తెలుస్తుంది. ఏ సినిమాకి అయినా పర్ఫెక్ట్ ఎలిమెంట్ ఒకటి చాలు ఎక్కడ లేని హైప్ తీసుకురావడానికి.

నేటి దినపత్రిక
సూర్య చిత్ర
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
ENTERTAINMENT UNLIMITED
శుక్రవారం 18 ఏప్రిల్ 2025


డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్, మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి నటిస్తున్న తన అత్యంత ప్రతిష్టాత్మక పాన్-ఇండియా ప్రాజెక్ట్‌ను ఇటీవలే అనౌన్స్ చేశారు. ఉగాది శుభ సందర్భంగా ప్రకటించిన ఈ చిత్రాన్ని పూరి జగన్నాథ్, చార్మీ కౌర్ తమ బ్యానర్ పూరి కనెక్ట్స్ పావు గ్రాండ్ గా నిర్మిస్తారు.

ఈ హైలీ యాంటిసిపేటెడ్ సినిమా కోసం పూరి జగన్నాథ్ పవర్ ఫుల్ కథని రాశారు. ఇందులో విజయ్ సేతుపతి నెవర్ బిఫోర్ క్యారెక్టర్‌గా కనిపించబోతున్నారు. విజయ్ సేతుపతి అవుట్ స్టాండింగ్ పెర్ఫార్మెన్స్, డిఫరెంట్ అవతార్ లో చూడబోతున్నారు ఆడియన్స్.

ఎక్సయిట్మెంట్ పెంచుతూ, యాక్ట్రెస్ టబు ఈ చిత్రంలో చాలా కీలకమైన పాత్రలో కనిపించనున్నారు. సెలెక్టెడ్ రోల్స్ కి పాపులరైన టబు, ఈ పాత్ర, కథాంశం నచ్చి వెంటనే ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టులో భాగం కావడానికి అంగీకరించారు.

ఈ సినిమా జూన్‌లో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది, తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీతో సహా పలు భాషల్లో ఈ చిత్రం విడుదల కానుంది.

త్వరలోనే ఈ చిత్రంలోని ఇతర నటీనటులు, సిబ్బందిని మేకర్స్ అనౌన్స్ చేశారు.



నేటి దినపత్రిక
సూర్య చిత్ర
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
ENTERTAINMENT UNLIMITED
శుక్రవారం 18 ఏప్రిల్ 2025


రాహుల్ విజయ్, నేహా పాండే హీరో హీరోయిన్లుగా నటిస్తున్నసినిమా "ఖేల్ ఖతమ్ దర్వాజా బంద్". ఈ చిత్రాన్ని వేదాన్ష్ క్రియేటివ్ వర్క్స్ బ్యానర్ పై ప్యాషనేట్ ప్రొడ్యూసర్ అర్జున్ దాస్యన్ నిర్మిస్తున్నారు. "ఖేల్ ఖతమ్ దర్వాజా బంద్" సినిమాను హిలేరియస్ ఫన్ రైడ్ గా నూతన దర్శకుడు అశోక్ రెడ్డి కడదూరి రూపొందిస్తున్నారు.

త్వరలోనే ఈ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ మూవీ నుంచి 'ఏదో ఏదో..' లిరికల్ సాంగ్ రిలీజ్ చేశారు.

'ఏదో ఏదో..' రిలికల్ సాంగ్ కు పూర్ణాచారి క్యాచీ లిరిక్స్ అందించగా, సురేష్ బొబ్బిలి బ్యూటిఫుల్ గా కంపోజ్ చేశారు. కార్తీక్, హరిణి మంచి ఫీల్ తో పాడారు. 'ఏదో ఏదో..' సాంగ్ ఎలా ఉందో చూస్తే...'ఏదో ఏదో ఏదో జరిగెనే యెద లోపలా, ఏవో ఏవో కలలు విరిసెనే, నిన్నా మొన్నా లేదే అరే ఏంటిలా, ఉన్నట్టుండి ముంచేశావిలా, మనసే ముసుగులు తీసే, అడుగులు వేసే బయటకు నీతోనే, కలిసే నిమిషం వణికే, పెదవులు పలికే తకధిమి తందానే...' అంటూ ఆకట్టుకునేలా సాగుతుందీ పాట.



నేటి దినపత్రిక
# సూర్య చిత్ర
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
ENTERTAINMENT UNLIMITED
శుక్రవారం 18 ఏప్రిల్ 2025



మాస్ మహారాజా రవితేజ కథానాయకుడిగా నటిస్తున్న ప్రతిష్టాత్మక 75వ చిత్రం 'మాస్ జాతర'. భాను భోగవరపు దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్ కు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభించింది. ఇప్పుడు ఈ చిత్రం నుంచి మొదటి గీతంగా 'తు మేరా లవర్'ను విడుదల చేశారు. ప్రోమోతోనే అందరి దృష్టిని ఆకర్షించిన 'తు మేరా లవర్' గీతం కోసం ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా చూశారు. తాజాగా విడుదలైన ఈ పాట, ఒక్కసారి వినగానే శ్రోతలకు అభిమాన గీతంలా మారిపోతోంది. ధమాకా జోడి రవితేజ-శ్రీలీల అందరి అంచనాలను అందుకునేలా, అద్భుతమైన కెమిస్ట్రీతో మరోసారి మ్యాజిక్ చేశారు. ప్రేక్షకులకు వెండితెరపై పూర్తి స్థాయి ట్రీట్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నట్లు ఈ పాటతో చెప్పకనే చెప్పేశారు. సంగీత సంచలనం భీమ్స్ సిసిరోలియో 'తు మేరా లవర్' గీతాన్ని అద్భుతంగా స్వరపరిచారు. భాస్కరభట్ల సాహిత్యం మాస్ మెచ్చేలా ఉంది. రవితేజ బ్లాక్‌బస్టర్ చిత్రం 'ఇడియట్'లోని ఐకానిక్ చార్ట్‌బస్టర్ "చూపుల్తో గుచ్చి గుచ్చి చంపకే" పాటకు ట్రిబ్యూట్ గా మలిచిన 'తు మేరా లవర్' అభిమానులకు విందు భోజనంలా ఉంది.



నేటి దినపత్రిక
సూర్య చిత్ర
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
ENTERTAINMENT UNLIMITED
శుక్రవారం 18 ఏప్రిల్ 2025








మృణాల్ ఠాకూర్

నేటి దినపత్రిక
సూర్య చిత్ర
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
ENTERTAINMENT UNLIMITED

